

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

## అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలి

### కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, మార్చి 19 : అనుమానాస్పద లావాదేవీలను బ్యాంకర్లు గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన బ్యాంకు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రూ.50 వేలకు నుంచి రూ.10లక్షల మధ్య డబ్బుల లావాదేవీలు జరిగితే కచ్చితంగా రసీదు ఉండాలన్నారు. రూ.10 లక్షలకు పైగా లావాదేవీలుంటే ఆదాయ పన్నుశాఖ పరిధిలోకి వెళ్తుందని చెప్పారు. ఏటీఎంలలో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటీ వ్యాన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఏజెన్సీలు పెద్దమొత్తంలో డబ్బులు తరలించాలంటే తెలంగాణ సీఈవో నుంచి అనుమతి పొందాలన్నారు. లాకర్లలో ఉన్న గోల్డ్‌ను పర్యవేక్షించి, క్యాష్ జనరేట్ చేయడానికి క్యూర్ కోడ్‌ను వినియోగించాలన్నారు. వాహనాల నంబర్లను తనిఖీ చేయాలన్నారు. అలాగే ప్రతి రోజూ క్యాష్ డిపాజిట్ వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో, అదనపు కలెక్టర్ డేవిడ్, అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఎల్డీఎంఆర్ సత్యనారాయణ, బ్యాంకర్లు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్‌కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెసెంజర్ల సమస్యలను పరిష్కరించాలి

కేసముద్రం, మార్చి 19: రాష్ట్రంలోని అన్ని మండలాల విద్యా వనరుల కేంద్రాల్లో పని చేస్తున్న మెసెంజర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. మెసెంజర్ల సంఘం రాష్ట్ర బాధ్యుడు భిక్షపతి మాట్లాడుతూ.. సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు భిక్షపతి తెలిపారు.

## ఎంపీ కవితకు రైతుల కృతజ్ఞత

మహబూబాబాద్ రూరల్, మార్చి 19 : ఇటీవల గూడూరు మండలంలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన ఎంపీ మాలోత్ కవితకు అక్కడికి వచ్చిన రైతులు యాసంగి పంటలకు నీళ్లు లేక ఎండిపోతున్నాయని తమ గోడును చెప్పుకొన్నారు. వెంటనే స్పందించిన కవిత కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే స్పందించిన అధికారులు పాకాల నుంచి నీటిని విడుదల చేశారు. దీంతో పెనుగొండ, గోవిందాపురం, రెడ్యాల, దుబ్బగూడెం ప్రాంత రైతుల సాగు నీరు అందనుంది. సమస్య పరిష్కారమవడంతో రైతులు ఎంపీ కవితకు కృతజ్ఞతలు తెలిపారు.

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Thorrur Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Banoth Prabhas S/o Siri Resident of H.No. 4-A, Megya Thanda Agapet Village, Narasimhulapet Mandal of Mahabubabad Di. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

గ్రామపంచాయతీ దంతాలపల్లి, మండలం మరియు మండల పరిషత్తు దంతాలపల్లి, జిల్లా మరియు జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిషార్ వరంగల్, సబ్ రిజిష్ట్రార్ మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల దంతాలపల్లి గ్రామపంచాయతీ డోర్ నెం. 1-100/4/2/A లోని ఖాళీస్థలం విస్తీర్ణం 105.55 చ.గ.లు సమము 88.25 చ.మీ.లు సదరు స్థలములో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు. హద్దులు తూర్పు:దుస్స మధుగారి స్థలము, పడమర: ఆర్.టి.సి.కి సంబంధించిన స్థలము, ఉత్తరం: 15 ఫీట్ల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 21లోని కొమురయ్య గారి స్థలము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

## బాధిత కుటుంబానికి పరామర్శ

డోర్నకల్, మార్చి 19: చిలుక్కోయలపాడు గ్రామానికి చెందిన బోయిన ఎల్లమ్మ (60) ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు ఉడుగుల వీరన్న, బోయిన రంజిత్ ఉన్నారు.

**మృతుడి కుటుంబానికి..**

నర్సింహులపేట: మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కొత్త నర్సింహారెడ్డి (85) అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ బోడపట్ల నర్సయ్య, డాక్టర్ యాదగిరిరెడ్డి, ఆయూబ్ పాషా తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, **PAMU JYOTHI, W/o. PAMU SRINIVASU,** R/o. H.No. 2-1-666, Gopalapur Cross Road, Vidyaranyapuri Hanumakonda- 506009, changed my name as **RAPOLU JYOTHI, W/o. PAMU SRINIVASU.** Hence forth I shall be called as **RAPOLU JYOTHI, W/o. PAMU SRINIVASU** for all the Purpose.
NTW-14312

**CHANGE OF NAME**

★I, **DASARI MADHAVI** (Old Name), R/o. H.No. 1-7-105/2, Revenue Colony, Subedari, Hanam konda. 506001, Have changed my Name as **PONUGOTI MADHAVI** ( New Name) for all purpose.
NTW-14313

**ఉచిత వైద్య శిబిరం**

★మార్చి 22, 23 శుక్ర, శనివారం ఉచితంగా డెంటల్ OP చూడబడును. ఉచితంగా డెంటల్ మందులు ఇవ్వబడును. యోగనంద హాస్పిటల్, DLR గార్డెన్ ప్రక్కన, ములుగు. సెల్: 7901234546.
NTW-00

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565



### అత్యల్ప ఓటర్లు ఇక్కడే..

రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. వీటిలో అత్యధిక ఓటర్లు మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో ఉండగా, అత్యల్ప ఓటర్లు మహబూబాబాద్ నియోజకవర్గంలో ఉన్నారు. తాజా గణాంకాల ప్రకారం.. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో 30,98,816 ఓటర్లుండగా, మహబూబాబాద్ పరిధిలో అత్యల్పంగా 15,27, 049 మంది ఓటర్లు ఉన్నారు. ఈ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో కూడా పురుషుల మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. ఎస్టీకి రిజర్వ్ అయిన ఈ పార్లమెంట్ స్థానంలో గిరిజన జనాభాతోపాటు మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. దీంతో ఇక్కడ అభ్యర్థుల గెలుపు ఎక్కువగా గిరిజన ఓట్లతోపాటు మహిళా ఓటర్లపై ఆధారపడి ఉన్నది.



# హ్యాట్రిక్ దిశగా అడుగులు

- మానుకోట పార్లమెంట్ స్థానంపై 'గులాబీ' గురి
- ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి
- రాష్ట్రంలో మానుకోట పరిధిలోనే అత్యల్ప ఓటర్లు

మహబూబాబాద్, మార్చి 19 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 17 ఎంపీ స్థానాల్లో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో అత్యధిక ఓటర్లు ఉండగా, అత్యల్ప ఓటర్లు మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో ఉన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం 1957లో ఏర్పడగా, జనరల్‌కు కేటాయించారు. అప్పుడు దీని పరిధిలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు డోర్నకల్, చిల్లంచర్ల, నర్సంపేట, ములుగు, వర్ధన్నపేట, చెన్నూరు ఉండేవి. మానుకోట పార్లమెంట్ పరిధిలో 1957, 1962,1965(ఉప ఎన్నిక)లో మూడుసార్లు ఎన్నికలు నిర్వహించిన తర్వాత 1967వ సంవత్సరంలో ఈ నియోజకవర్గం రద్దయింది. తర్వాత 2009లో పునర్విభజనలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మళ్లీ ఏర్పడగా, ఈ స్థానాన్ని ఎస్టీకి రిజర్వ్ చేశారు. పూర్వ ఖమ్మం జిల్లా నుంచి ఇల్లెందు, పినపాక, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్, నర్సంపేట, ములుగు నియోజకవర్గాలతో కలిపి మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో ఈ పార్లమెంట్ స్థానం ఏర్పాటు చేశారు. 1957, 1962, 1965(ఉప ఎన్నిక)తోపాటు 2009 పార్లమెంట్ ఎన్నికల్లో ఈ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన 2014, 2019 ఎన్నికల్లో ఈ స్థానాన్ని బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుచుకున్నారు. ఇప్పటి వరకు మొత్తం ఆరుసార్లు ఎన్నికలు జరుగగా, కాంగ్రెస్ అభ్యర్థులు నాలుగు సార్లు, బీఆర్ఎస్ అభ్యర్థులు రెండుసార్లు గెలుపొందారు. 2014 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్, 2019లో మళ్లీ బీఆర్ఎస్ నుంచి మాలోత్ కవిత గెలుపొందారు. ప్రస్తుతం జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు సునాయాసం కానున్నది. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ మాలోత్ కవిత ఇప్పటికే ప్రచారంలో దూసుకెళ్తున్నారు. మానుకోట పార్లమెంట్ స్థానంపై మూడోసారి గులాబీ జెండాను ఎగరేసి హ్యాట్రిక్ సాధించేలా అడుగులు వేస్తున్నారు.

## తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు

### మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

తొర్రూరు, మార్చి 19 : వేసవిలో మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఎద్దడి రాకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించి, తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పీ శాంతికుమార్ తెలిపారు. వెంకటాపురం రహదారిలో, పెద్ద చెరువు సమీపంలో ఉన్న తాగునీటి బావుల్లో నీటి శుద్ధి పనులను మంగళవారం ఏఈ రంజిత్‌తో కలిసి పరిశీలించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్న సమాచారంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. పాలేరు రిజర్వాయర్‌లో నీటి నిల్వలు తగ్గడంతో మిషన్ భగీరథ నీటి సరఫరా గతంలో కంటే తగ్గే అవకాశం ఉందని ఇంజినీరింగ్ అధికారులు ఇప్పటికే పలుమార్లు సమాచారం ఇచ్చారని, దీంతో తొర్రూరులో గతంలో తాగునీటిని అందించిన బావులను వినియోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ బావులను శుద్ధి చేసి, నీటిని పరీక్షల నిమిత్తం పంపామని, రిపోర్ట్ వచ్చిన తర్వాత భగీరథనీటితో పాటు ఈ రెండు బావుల నీటిని కూడా మున్సిపాలిటీ ప్రజల అవసరాల నిమిత్తం సరఫరా చేసేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. కొన్ని రోజుల పాటు నీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని ఆయన సూచించారు.



మంచినీటి బావిని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, ఏఈ రంజిత్



చైతన్య టెక్నో స్కూల్‌లో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

## రెండో రోజు ప్రశాంతం

### 'పది' పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

మహబూబాబాద్ రూరల్, మార్చి 19: జిల్లాలోని 49 కేంద్రాల్లో రెండో రోజు మంగళవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 8,182 మంది విద్యార్థులకు గాను 8,162 మంది పరీక్ష రాయగా, 20 మంది గైర్హాజరయ్యారని, ఇద్దరు ప్రైవేట్ విద్యార్థులు కూడా పరీక్ష రాసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలల్లోని పరీక్ష కేంద్రాలను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తనిఖీ చేశారు. మిగతా కేంద్రాలను అదనపు కలెక్టర్ డేవిడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరిశీలించాయి. హాల్ టికెట్లను సరి చూసిన తర్వాతనే విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. అన్ని కేంద్రాల వద్ద తాగు నీరు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిసరాలపై పోలీసులు, ఇన్విజిలేటర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున సెంటర్ల వద్ద జనం గుంపులుగా ఉండొద్దన్నారు. అనుమతి లేకుండా ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించొద్దని, ప్రధానంగా సీసీ కెమెరాల పనితీరును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

డోర్నకల్, మార్చి 19 : మండలంలోని ఉయ్యాలవాడ, అందలనాలపాడు, మన్నెగూడెం పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ తిరుపతి రావు మంగళవారం పరిశీలించారు. అనంతరం డోర్నకల్ ముల్కలపల్లి ఎన్నికల చెక్ పోస్ట్‌ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. సీఐ ఉపేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**కురవిలో పరిశీలించిన సీఐ, ఎస్సై**

కురవి: మండలంలోని పోలింగ్ కేంద్రాలను రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్సై గోపి మంగళవారం పరిశీలించారు. ఎస్పీ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు వారు తెలిపారు. అదేవిధంగా కేంద్రాల్లో ప్రజలకు తప్పనిసరిగా మౌలిక కల్పించాలన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



డోర్నకల్: చెక్‌పోస్టును పరిశీలిస్తున్న డీఎస్పీ తిరుపతిరావు

## హౌసింగ్ బోర్డ్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, మార్చి 19 : మున్సిపాలిటీ పరిధిలోని యాళ్ల సత్తిరెడ్డి కమ్యూనిటీ హాల్‌లో హౌసింగ్ బోర్డ్ కాలనీ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సలహాదారుడు వీరారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కాలనీ అధ్యక్షుడిగా బాలూనాయక్, ప్రధాన కార్యదర్శిగా వాకిని నర్సిరెడ్డి, కోశాధికారిగా సింగం లింగయ్య, ఉపాధ్యాక్షుడిగా బెచ్చిరెడ్డి, వీరస్వామి, సహాయ కార్యదర్శులుగా వీరూనాయక్, అనిల్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.



బాలూనాయక్

## కుష్టు నిర్మూలనకు కృషి చేయాలి

డోర్నకల్, మార్చి19 : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి సద్విజ కోరారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో డాక్టర్ సద్విజ మాట్లాడుతూ.. డోర్నకల్ మండలంలో 64 బృందాలు ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. అనుమానితులను గుర్తించి నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈనెల 24 వరకు వ్యాధి నిర్మూలన సర్వే జరుగుతుందని తెలిపారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

గూడూరు,మార్చి19: మండలంలోని గుండెంగ గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నగేశ్ మంగళవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... సీఐ బాబురావు ఆదేశాల మేరకు మండలంలోని గుండెంగ గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు ఓ వ్యక్తి వాహనంతో అనుమానాస్పదంగా కనిపించడంతో అతడిని పట్టుకొని, వాహనాన్ని తనిఖీ చేశారు. 45 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని గుర్తించారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న భువనగిరి జిల్లా తుర్కపల్లికి చెందిన జీ బాలు అదుపులోకి తీసుకొని, వాహనం, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

**దంతాలపల్లిలో ఆరు క్వింటాళ్లు..**

దంతాలపల్లి : అక్రమంగా తరలిస్తున్న ఆరు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై కరుణాకర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మండలంలోని దాట్ల గ్రామం నుంచి అక్రమంగా రేషన్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఆ వాహనాన్ని సీజ్ చేసి, శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ పేర్కొన్నారు.

# దాహం.. దాహం

### ట్యాంకర్‌తో తాగునీటి సరఫరా

నర్సింహులపేట, మార్చి 19 : ఎప్పుడూ నీటితో కళకళలాడే ఆకేరు వాగు ఎండిపోవడంతో భూగర్భ జలాలు అడుగంటాయి. దీంతో పల్లెల్లో తాగునీటి కష్టాలతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. నర్సింహులపేట మండలంలోని కౌలస్యదేవిపల్లి గ్రామంలోని ప్రజలకు పూర్తి స్థాయిలో తాగునీరు అందక అవస్థలు పడుతున్నారు. 7వ వార్డులో వారం రోజులుగా నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందిపడుతుండడంతో జీపీ ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్‌తో సిబ్బంది ఇంటింటికీ తాగునీరు అందించారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే మున్ముందు ఇంకెలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



ట్యాంకర్‌తో నీరు పోస్తున్న జీపీ సిబ్బంది

## గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

గార్ల, మార్చి19: కల్లు గీత కార్మికుల కోసం గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5వేల కోట్ల నిధులను కేటాయించాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తోడేటి శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గౌడ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పోకడలతో నడుస్తున్నదని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం గీత కార్మికులకు కార్పొరేషన్‌తోపాటు నిధులు కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో మండ రవిగౌడ్, సత్యంగౌడ్, రాముగౌడ్, రాముడు, రాంబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



శ్రీనివాస్‌గౌడ్

## రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

దంతాలపల్లి, మార్చి 19: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం మండల పరిధిలోని రౌడీ షీటర్లకు డీఎస్పీ సురేశ్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేవిధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సంజయ్, ఎస్సై కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పెద్దబోయిన గణేష్,** S/o : సైదులు, **వయస్సు :** 20 సం||లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం :**బుర్హాన్‌పురం, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :** గ్రామ పంచాయితి బుర్హాన్‌పురం, మండలం, మండల పరిషత్తు మరిపెడ జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిష్ట్రార్ మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల బుర్హాన్‌పురం గ్రామ పరిధిలోని డోర్ నెం.3-50లోని ఆర్.సి.సి. కప్పు నిర్మిత గృహ విస్తీర్ణం : 533-57 చ||ఫీ|| గృహముతో సహ ఖాళీ స్థల విస్తీర్ణం : 286-29 చ||గ||లు, సమము : 239-37 చ||మీ||, (Assessment No: 391)డాక్యుమెంట్ **నెం.157/2024** గల ఆస్తికి సరి హద్దులు : **తూర్పు:** నలబోలు ప్రతీప్ రెడ్డి గారి గృహము, **పడమర :** పి.డబ్ల్యూడి రోడ్డు, **ఉత్తరం :** బచ్చు ఉపేందర్ గారి గృహము, **దక్షిణం :** షేక్ అమీన్ గారి గృహము.

**దండా సుధాకర్ రావు,** అడ్వకేట్, ఖమ్మం.
**సెల్ : 9399311809**

## యువత ఆదర్శంగా నిలవాలి

గంగారం, మార్చి 19 : యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు, చదువుపై దృష్టి సారించాలని చుంచ నాగేశ్వరావు సూచించారు. మండల కేంద్రంలోని బ్యాంకు కాలనీలో ఉంటూ విద్యుత్ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న చుంచ నాగేశ్వరావు తన తండ్రి చుంచ పాపయ్య జ్ఞాపకార్థం యువతకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు చుంచ నారాయణ, మంగమ్మ, కార్తీక్ పాల్గొన్నారు.



స్పోట్స్ డ్రెస్ అందిస్తున్న నాగేశ్వరావు,సాంబలక్ష్మి దంపతులు

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

దంతాలపల్లి, మార్చి 19: రాష్ట్ర ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకే ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో అయన మాట్లాడుతూ.. పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు, ఉపాధి కోసం పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. మత రాజకీయాలు చేస్తున్న మోదీకి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు రమేశ్, సారయ్య, మురళి, వెంకటయ్య, కృష్ణ, జనార్దన్ పాల్గొన్నారు.

## లంపీస్కిన్ వైరస్‌తో ఎద్దు మృతి

దంతాలపల్లి, మార్చి 19: మండలంలోని రామానుజపురం గ్రామంలో పశువులకు లంపీ స్కిన్ వైరస్ సోకుతున్నది. గ్రామానికి చెందిన కలాకుంటి అంజయ్యకు చెందిన ఎద్దుకు వైరస్ సోకి దద్దుర్లతో మంగళవారం మృతి చెందింది. గతంలో దేశంలోని పశువులకు లంపీ స్కిన్ వైరస్ సోకి వేలాది పశువులు మృతి చెందిన ఘటనలను గుర్తుకు చేసుకొని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లంపీ స్కిన్ వైరస్ నుంచి పశువులను కాపాడాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

## ఆరోగ్యంపై దృష్టి సారించాలి



పెద్దవంగర: అవగాహన కల్పిస్తున్న సీడీపీవో హైమావతి

పెద్దవంగర, మార్చి19 : ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సీడీపీవో హైమావతి సూచించారు. మంగళవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గర్భస్థ శిశువు నుంచి పుట్టి పెద్దయ్యే వరకు ఆరోగ్య రీత్యా అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్, పోషణ అభియాన్ కార్యక్రమ కో ఆర్డినేటర్ అశోక్, సూపర్‌వైజర్ కవితారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు సుకన్య, అరుణ, మంజుల, రేణుక, సునీత, అండాలు, సరళ, నీలవేణి, ఝాన్సీ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

**పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం**

బయ్యారం, మార్చి19 : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటామని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సర్దార్‌బీ అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మీనర్సింహపురం అంగన్‌వాడీ కేంద్రంలో ఉప్పలపాడు సెక్టర్ స్థాయి పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలకు చిరుధాన్యాలు, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పృథ్వీ రాజ్, కిరణ్, సునీత పాల్గొన్నారు.

## చికిత్స కోసం రూ.70వేల సాయం



నగదు అందిస్తున్న మిత్రులు

దంతాలపల్లి, మార్చి 19: అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి తోటి స్నేహితులు మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని పెద్దముప్పారం గ్రామానికి చెందిన పోలోజు నవీన్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇదే గ్రామంలోని జడ్పీఎస్ఎస్‌లో పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితులు విషయం తెలుసుకొని రూ.70వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు చెలుమల్ల రాజేందర్, ఈగ మహేశ్, యన్నం వెంకట్, రాంబాబు, చెన్న వెంకట్, రాంబాబు, కోడి రవి, కిరణ్, హబీబ్, సంజీవరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టుల అందజేత

దంతాలపల్లి, మార్చి 19: మండలంలోని కుమ్మరికుంట్ల జడ్పీఎస్ఎస్ విద్యార్థులకు వాసవీ క్లబ్ సరస్వతీ తొర్రూరు ఆధ్వర్యంలో టై, బెల్టులు మంగళవారం అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు సోమయ్య మాట్లాడుతూ.. పాఠశాలలో గణితం బోధించే ఉపాధ్యాయుడు రమేశ్ వివాహ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు టై, బెల్టు, ఐడీ కార్డులను అందించినట్లు తెలిపారు. క్లబ్ కార్యదర్శులు శ్రీనివాస్, నవీన్, ఉపాధ్యాయులు వెంకన్న, జాఫర్ అలీ, శోభరాణి పాల్గొన్నారు.

## వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

దంతాలపల్లి, మార్చి 19 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల్లో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశించారు. మండల కేంద్రంలోని సూర్యాపేట రహదారిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును మంగళవారం రాత్రి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. డీఎస్పీ సురేశ్, సీఐ సంజీవ్, ఎస్సై కరుణాకర్, సిబ్బందిఉన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

మహబూబాబాద్ రూరల్, మార్చి 19 : టీఎస్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రీనారాయణ తండ్రి సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్ రావు